# జ్ఞానోదయం

— శ్రీశా

ఎందుకలా కారణం చెప్పకుండా మండి పడతారు?

అవునే మన పుత్రరత్నం చేసిన పన్లకి అపూర్వ సంతోషించు

మీరేం ఎత్తి పొడవక్కర్లేదు యీ తకూ వాడంత కానిపనేం చేశాడు. అని విసుక్కొంటూ రుక్మిణమ్మ

నీ కొడుకు ప్రయోజకత్వం నీకేం తెలుస్తుందే యింట్లో కూర్చునే దానికి వాడు మన ఊహించనంతదాకా పెరిగి పోయాడు అదే ధోరణిలో అన్నారు రిటైర్డు జడ్జి రామారావుగారు

ఏమైంది నాన్నా? అసలు విషయమేమిటో తెల్సుకొందామని అడిగింది శారద.

ఏమవుతుందమ్మా! మన వాడు పట్టాలుతప్పిన రైలులా ముళ్ళదారెంబడి నడుస్తున్నాడు అదారి మంచిది కాదన్నా విన్పించుకొనే స్థితిలోలేడు.

అంటే...?

నేనేం చెప్పనుకారదా? పోయిన నెలలో మార్కుల్స్ తక్కువ రావటానికి కారణం ఏమిటో యిప్పుడు తెల్సింది వ్లక్ పరీక్షల్లోమాత్రం సగిగ్గా మార్కుల్స్ వస్తాయనీ నాకు నమ్మకం కుదరటంలేదు

ఎందుకలా అనుకొంటారు నాన్నా వాడు తెలివిగలవాడు, వాణ్ణి మీరు నమ్మాలి.

అందరూ నీలాగే వుండరుతల్లీ అప్పుడే వీడు ప్రేమవ్యవహారం సాగిస్తున్నాడు 18 ఏళ్ళున్నా లేని వీడికి ప్రేమ ఏమిటో నాకంతుబట్టడంలేదు.

ఆఁ! అంది రుక్మిణమ్మ ఆశ్చర్యపోతూ

దీన్నే Calf love అంటారు చక్కగా చదువుకొని బాగుపడ్డాడనుకొన్నాగాని, యిలా పనికిమాలిన వెధవలా తయారవుతాడనుకోలేదు- చదువూ, భవిష్యత్తుసర్వం నాశనం చేసుకోడానికి యిదే ప్రారంభం- యింతచిన్న వయసులోనే జీవితాన్ని వీళ్ళు ఎందుకిలా నిర్లక్ష్యం చేస్తారో నాకర్థం కావడం లేదు—

ఎవరో చెప్పారని వాడిమీద తారాజువ్వలా ఎగిరిపడ్డం బాగా నేవుంది- వాసాలా చేస్తాడంటే నేనునమ్మను- అంది రుక్మిణమ్మ కొడుకుని వెనకేసుకొస్తూ

ఎవరో చెపితే నేను వాడిమీద ఎగరటంలేదే తగినంత ఆధారంతోనే అంటున్నాను- యిదుగో ఒకపిల్ల నీకొడుక్కి రాసిన ప్రేమ లేఖలు విసిరాడు

పుత్తరాలు కూడా రాసు కొంటున్నారా?

అవునే యింకాస్త గారాంబచెయ్యి తర్వాత జరిగే కథేమిటో నాకుతెల్సు నేనా అమ్మాయిని చూడందే బ్రతకలేను- అని అంటూ ఆ ప్రేమించిన హృదయరాణి మరెవర్నో పెళ్ళాడటం, దాంతో మనవాడు దేవదాసై పోయి జగమే మాయ అంటూ పాడుకోవడం ఛీ! ఈ కాలపు కుర్రకారుకి ప్రేమ అనేది ఓ ఆటయిపోయింది- జీవించడం ఓ సరదా! చదువుకోరా నాన్నాఅని కాలేజీ చేర్పిస్తే అక్కడ వీడు చేస్తోన్న నిర్వాహకం యిది-

ఓ మూలగా అపరాధిలా తలొంచుకొని నిలబడ్డాడు మాధవ్

ఏరా! నీ భవిష్యత్తుమీద నీజీవితం మీద నీకూ కొన్ని బాధ్యతలున్నాయి- వాటిని నిర్లక్ష్యం చేస్తే దాని పరిణామాన్ని, ఫలితాన్ని జీవితాంతం అనుభవించాల్సి వుంటుంది. చెప్పు! యిలా ప్రేమా గీమా అంటూ చదువును పాడు చేసికొని చివరకు ఏ గుమాస్తాగానో బ్రతుకుదామనుకొంటున్నావా పోనీ అదైనా చెప్పు- మాకూ తెల్సుంటుంది- అన్నారు రామారావు గారు కొడుకునుద్దేశించి:

అయినా అందరి అల్లరి వెధవల్లా వీడు తయారయాడేమిటి చెప్మా ఈ రాధెవరో గడుసుదల్లేవుంది- లేకుంటే, బరితెగించియిలా పుత్తరాలు రాస్తుందా? వీణ్ణి అమాయకుణ్ని చేసి వల్లో వేసుకోవాలని ప్రయత్నం చేస్తోంది-

తల్లిమాటలు శారదకు నచ్చలేదు-

తప్పంతా ఆ అమ్మాయినెత్తిన్తే తోయకు- అసలు మన బంగారం మంచిదయితే ఒకర్ని అనవల్సిన పనేమిటి? అంది శారద

అవునే! ఆ అమ్మాయికి బుద్ధిలేకపోతే మనవాడి బుద్ధేమైంది? మనవాడి తప్పూ వుంది- ఒక్కడే కొడుకంటూ ఓ డిసిప్లిన్, పాడు లేకుండా గారాబం చేసి చెడగొట్టారు- నేను మొదట్నుంచి,

[తరువాయి 14వ పుటలో]

# జ్ఞానోదయం

[11వ పుట నుండి]

పెచ్చరిస్తూనే వున్నాను- వాడి భవిష్యత్తు గురించి నామాటకి వాడెంత విలువిస్తున్నాడో ఈ పుత్రగమే చెప్తోంది- ఛ యిలాంటి వాడని తెలుస్తే అసలు కాలేజీలో చేర్పించ నేబోదును-

అయ్యో రాత! యింత చిన్న విషయానికింత రాద్ధాంతం చేస్తారెందుకు! ఏదో కుర్రతనం ఆకతాయిపన్లు చేశాడు- అంత దానికే కొంప లంటుకుపోయినట్టు బాధపడ్తారేం, తెలిక చేశాడేలనుకోండి-

అవునవును- నువ్వూ తెలియకే వాణ్ని బాగాగారాబంచేసి పాడుచేశావ్ ఏఁవీఁ తెలీకపోవడానికి అన్నెల్ల బుజ్జి పాపాయా!

అలా అనకండి నాన్నా! నిజఁవేఁ! ఒక్కడే మగపిల్లాడని అమ్మ వాణ్నిగారాబంగానే చూస్తోంది- అంతమాత్రాన వాణ్నిలాంటి వెధవపన్లు చెయ్యమని అమ్మ చెప్పలేదు- ఆమె వాణ్నికన్నతల్లి నాన్నా! అమ్మకెక్కడా వాడు బాగు పట్టఁవేఁ కావాల్సింది- ఏతల్లి తన చేతులారా కన్నకొడుక్కి అపకారం చెయ్యదు- మరోవిషయం మాధవ్ యింత వరకు బాగానే చదువుతూ వచ్చాడు- కాలేజీలో చేరింతర్వాతే కొంత మార్పొచ్చింది నిజఁమే- అదీ వయసును బట్టి-

కొంతేఁవిఁటే కొంత! చాలామార్పే వచ్చిఁది- వీడు మన కొంప ముంచేలా వున్నాడు ఏఁరా మాధవ్! దీనికి నువ్విచ్చే సంజాయిషీ ఏఁవిఁటి?- అని నిలేశారు రామారావుగారు మాధవ్‌ని-

సంజాయిషీ యిచ్చే అవసరం నాకు లేదు- అంటూ గిరుక్కున వెను దిరిగి తన గదిలోకెళ్ళి తలుపు వేసుకొన్నాడు-

మాధవ్ అందరూ అలాగే నిలబడి పోయారు-

చూశావా వాడెంత పెగసరంగా జవాబిచ్చాడో! సంజాయిషీ యిచ్చే అవసరంలేదట! చాలా తెలివితేటలు అబ్బినై యిలాంటి తలబిగుసు వెధవల్ని ఎలాదారికి తేవాలో ఆ దేవుడికే ఎరుక- ఒక చెప్పుదెబ్బ కొట్టి చెప్పే స్టేజికిదాటిపోయాడు- వాడెలాఅన్నా తగలడనీ వీడు నా కడుపున చెడ పుట్టాడు అంటూ నిస్సహాయంగా కుర్చీలో కూలబడిపోయారు-

తమ్ముడి ప్రవర్తన శారదకు కొత్తగా, బాధగా అన్పించింది-

మధు గురించి మీరంతగా బాధపడకండి నాన్నా! అని మాత్రం శారద అనగల్గింది-

★ ★ ★

ఛీ! ఎందుకొచ్చిన బ్రతుకు? యింటి నుంచే వెళ్ళిపోతే బావుణ్ను కానీ తను వెళ్ళలేడు ఎక్కడికి వెళ్ళాలి ఏంచేయాలి వివేకంలో పిరికితనంలోనో కానితనకు పోనీయడంలేదు- తనకొచ్చిన వుత్తరాన్ని నాన్నతీసుకొని ఎందుకు చదవాలి? అలాచేయడం సభ్యతకాదని తెలీదా? ఎందుకు తెలియకుండా వుంటుంది-

వారిక్రిందవుంటున్నాననేగా యిలా అంటున్నారు. అని తను అనుకోడంలో ఏంతప్పులేదు చదువుపూర్తయ్యేదాకా తన కాళ్ళమీదతను నిలబడగలిగేదాకా వీళ్ళకిందవుండకతప్పదు, అంతమాత్రాన తనమీద తమ సర్వాధికారాలు వున్నాయనుకోడమేనా? తనకు స్వేచ్ఛ అవసరంలేదా? ఎదురుతిరుగుతోన్న మనసును అదుపులో పెట్టడం కష్టంగావుంది. తన అసహాయస్థితిమీద తనకే జాలిపుట్టుకొచ్చి ఏడుపుకూడా వస్తోంది-

చదువుకున్న అక్కయ్యా కూడా తనను అర్థంచేసికోలేకపోయింది: అక్కయ్యకూడా తననే తిట్టింది. బానిసత్వం వీళ్ళందరికి బాగా జీర్ణించుకుపోయింది. అందరూ తమకు స్వంత అభిప్రాయాలు లేనట్టు నాన్నమాటకే అవునంటూ తల లూపుతారు. ఆయన్ని ధిక్కరించాలని తనకూలేదు- కానీ ఆయన వేసేసంకెళ్ళే తనకు బాధాకరంగావుంది-

రాధను తనెలా మర్చిపోగలడు? రాధనుచూడందే తనొక్కక్షణమన్నా వుండగలడా? రాధ నిజంగా ఎంత అందంగా వుంటుంది? అన్నిటికంటే అందమైనవి ఆ నల్లని కాటుక కళ్ళు ఆ కళ్ళల్లో ఎంతఅందం! యితర్లని యిట్టే ఆకర్షించుకొనే వశీకరణశక్తి విపరీతమైన ప్రేమ ఆకర్షణ ఆకళ్ళల్లోవుంది- మత్తును చల్లే ఆ కాటుక కళ్లె తనను ముగ్దుణ్ని చేసి, మూగవాణ్నిగా మార్చినై ఏనాటికైనా రాధ తనదే!



శ్రీ మారుతీప్రసన్న
మీ భవిష్యత్తు తెలుసుకోండి
అన్నివిధములైన ప్రశ్నలకు
జ్యోతిష విషయములకు
ఈ క్రిందివారిని సంప్రదించండి
జ్యోతిష ప్రశ్నా
సాముద్రిక విశారద
కె.యస్. అనంత
పాడిత్తాయి
ఫోన్ : 61591
గాయత్రి భవన్ ఎదుట బిల్డింగ్
దీపక్ మహల్ వెనుక
నారాయణగూడ
హైదరాబాదు.

ఈ ప్రేమలూ అవీ శారదక్కయ్యకు తెలుస్తే పరీక్షలు. మార్కులు, ఫస్టు క్లాసు, మెడికల్ కోర్సు- వీటి గురించే ఆమెకు తెల్సు అక్కయ్య తన హృద యాన్ని స్మశానంలా చేసుకొంది- ఆమె మనసు పువ్వులాంటిదే కానీ, దానికి రంగు, పరిమళం లేకుండా చేసుకొంది- ఆమె మనసు పువ్వులాంటిదే కానీ, దానికి రంగు, పరిమళం లేకుండా చేసుకొంది- నాన్నగారి అభిప్రాయాలతో అక్కయ్య ఏకీభవించినట్లు తను మాత్రం ఆమెలా నాన్నగారి ధోరణికి తలూపదు-

మధూ! తలుపుతియ్యి అంటూ శారద పిలవడంతో ఆలోచనల్ని ఓ ప్రక్కకు నెట్టివేసి తలుపుతీశాడు శారదవచ్చి కుర్చీలో కూర్చుంది,

మధూ! ఎందుకలా తలబిరుసుగా సమాధానంచెప్పి వచ్చేశావు: అలా అనడం ఎంతతప్పు! పరోక్షంగా నాన్నని అవమానించానన్నమాట నువ్వా పనిని మానర్కు తెలిసే చేశావా?... కనీసం నా దుడుసు తనానికి నాన్నగా రెంతగా బాధపడ్డారో అదైనా ఆలోచించావా? కన్న తల్లిదండ్రులతో అలా గేనా మట్లాడేది?

మాధవ్ ఏమీ మాట్లాడలేదు

అసలు నీకింతకోపం రావటాన్కి కారణం?

నా పుస్తకాల్ని నేనులేకుండా తీసి చదవడంతో నాకొక్కోపం వచ్చింద నాకే కాదు అలాచేస్తే నీకూ కోపంవస్తుంది. అయితే అలా డ్రాయర్లోవెలికి లెటర్ని చదవడంలో నాన్నగారి వుద్దేశ్యం ఏమిటి?

తండ్రికిగల బాధ్యతోపాటు ఆ మాత్రం హక్కుందనే నా అభిప్రాయం

అది నీ అభిప్రాయం మాత్రమేగా! అదిసర్లే... మధూ! నువ్వు పెళ్ళి చేసుకోక తప్పదా!

తప్పదు

ఏమిటి నీకింత పట్టుదల? అప్పుడే నీకు పెళ్ళా

నేనా అమ్మాయిని ప్రేమించాను, పెళ్ళీచేసుకొంటాను.

మరి చదువు...!

చదువుకొంటాను.

చదువెలా సాగుతుందని నీ వుద్దేశ్యం చదువూ, కాపురం రెండూ ఒకేసారి వెలగబెడదా మనుకొంటున్నావా? పిల్లనెత్తుకొని ఆడిస్తావా లేక పుస్తకాలు చదివి పరీక్షలకు వెళతావా?

అక్కయ్యా!

ఏమిట్రా యిదంతా?... నీకు సిగ్గున్నట్టులేదే. నీకు తెలిసిపోతే పెద్దవాళ్ళు చెప్పింది బుద్ధిగా వినాలి తర్వాతనువ్వే విచారిస్తావు అందర్నీ కాదని నువ్వా అమ్మాయిని చేసికొని సుఖపడగలవా?

లేకపోతే మీకోసం నా సుఖాన్ని ఆనందాన్ని త్యాగం చేయాలా! క్షమించు అక్కా. అంత త్యాగం నాలోలేదు.

పిచ్చిగా మాట్టాడక, నిన్ను యింత వరకు పెంచి, నిన్ను చదివిస్తోంది స్వార్థంతో నీదారినువ్వు చూసుకొందుక్కాదు నాన్న, అమ్మ, మేమునీ మీదఎన్నో ఆశలు పెట్టుకొన్నాం. వాటిని నెరవేర్చే బాధ్యత నీకులేదా?

నిజంగా చెప్పాలంటే నాకులేదు ఎందుకంటే ఆశలు పెంచుకోమని నేనెన్నడు చెప్పలేదు.

మధూ!... నీ తెలివికి సంతోషించాలో, ఏడవాలో అర్థంకావడంలేదు, జీవితంఅంటే ఏమిటో నీకుసరిగా తెలిడంలేదు, జీవించడం నీకు సరదాగా వుండొచ్చు రెండు నవలలు, కాస్త కవిత్వాల చదివి 'ప్రేమ' 'ప్రేమ' అంటూ అర్థం లేకుండా కలవరిస్తున్నావ్.

నాలుగురోజులాగితే నీకే తెలుస్తుంది, జీవితం అంటే ఏమిటో!

జీవితం పూర్తిగా అర్థమయ్యేదాకా దాన్ని అనుభవించవని మడిగట్టుకూర్చోడం ఏమీ చేతకానివాళ్ళు చేసేపని. నా జీవితం ఏమిటో, నాకేం కావాలో నాకుతెల్సు ఏది ఏమైనా యిప్పుడు పెళ్ళిచేసుకోకతప్పదు. అంటూ మొండిగా చెప్పాడు.

మధూ పెళ్ళంటే మాటలు కాదు నాకు యిలాంటి పూంకదంపుడు కబుర్లు చెప్పక. ముఖ్యంగా పెళ్ళికి పెద్దల అంగీకారం ఎంతయినా అవసరం, పెళ్ళి చేసికుంటే ఏదో వారిగి వాళ్ళొచ్చి పడ్డుందనుకొంటున్నావేమో ఏమన్నా వస్తే, పిల్లలూ, సంసారం చికాకు, త్వరలోనే ముసలితనం అంతే

తెల్సు

మధూ మొండిగా మాట్టాడక. పరిస్థితులు నీకనుకూలంగా లేనపుడు కాస్త తగ్గి సిదాంతించడం మంచిది నీకు మార్కులు సరిగా రాలేదు మెడి

[తరువాయి 18వ పుటలో]

ఉచితం

మీరు ఆర్థికంగా ఇబ్బందిపడు తున్నారా?

మీరు అనారోగ్యంతోబాధపడు తున్నారా?

దానికి మీరుఉండే ఇల్లేకారణం

మీరు వ్యాపారంలో నష్ట పో తున్నారా?

అందుకుకారణం మీరునివసించే స్థలమేఈదోషాలనివృత్తికిఈక్రింది వారిద్వారా ఉచిత సేవా పొందండి.

కాశీనాథుని సుబ్రహ్మణ్యము
C/o చుక్కాని వారపత్రిక
సుల్తాన్ బజార్, హైదరాబాద్.
Phone: 43173.

# జ్ఞానోదయం

[11వ పుట నుండి]

...సన్ చదివేందుకు వీల్లేదు అని ...ల్ని నప్పటుంచి నాన్న మండిపోతూ నిప్పులు చెరుగుతున్నారు ఈ క్షణంలో నువ్వు పెళ్ళి కావాలని పట్టుబడితే ఎలా వుంటుందో ఆలోచించు. అగ్నిలో ఆజ్యం పోసే ధైర్యం నీకుందా? కోపంలో వున్న నాన్నని రెచ్చగొట్టకు యింట్లో వాళ్ళనికూడా కొంచెం దృష్టిలో పెట్టుకో నిన్ను కన్నవారు యింకా బతికే వున్నారని గుర్తుంచుకో. అంటూ శారద మాధవ్ కేసి చూసింది మాధవ్ ఆమె చెప్పేమాటల్ని వింటునట్టులేదు. అతను కిటికిలోంచి బయటికి చూస్తూ కూర్చున్నాడు శారద నిట్టూరుస్తూ లేచి నిలబడింది.

★ ★ ★

ఏమిట్రా అలా దిగాలుపడి కూర్చున్నావ్

నేనింకా ఎవరికోసం బతకాలి?

వున్నట్టుండి యిప్పుడా అనుమానం దేనికొచ్చింది? యిన్నాళ్ళూ ఎవరికోసం బతికావ్ అందుకే బతుకు

డోంట్ బి సిల్లీ!

ఆల్ రైట్ అసలువిషయం ఏమిటి యిన్నాళ్ళూ నాదనుకొన్న రాధ పరాయిదైపోయింది

నిజంగానా?

అవును నువ్వేలేకుంటే ఈ రాధ కూడా వుండదు. ఈ రాధ ఎప్పటికైనా యీ మాధవుడిదే అంటూ తీయని మాటలు చెప్పిన రాధ యిలా చేసిందంటే నేను నమ్మలేక పోతున్నాను, యింత ఘోరంగా మోసగిస్తుందని నేను వూహించలేకపోయాను.

మధూ, రాధ ఆడపిల్ల. అందునా తండ్రిచాటుపిల్ల రాధను నీకివ్వడం వాళ్ళ తండ్రికి యిష్టంలేదు అంతే కాకుండా ఆడపిల్ల తండ్రిమాటను ఎలా కాదనగల్గుతుంది.

అయితే ప్రేమించిన వాణ్ణి కాదనొచ్చా?

మీ మగాళ్ళు చూపినంత తెగువ ఆడవాళ్ళు కుండదురా.

అవున్రా! మనసుకు నచ్చిన వాడికి ప్రేమలేఖలు రాసింది తండ్రి ఒప్పుకోక పోతాడా అన్న ధీమాతో యిప్పుడు కథ అడ్డం తిరగడంతో తండ్రిమాటను కాదనలేక పోయింది.

అయితేమరి ప్రేమ?

నీకింకా అర్థం కాలేదా? నిజంగా మీరు ఒకరినొకరు ప్రేమించుకొనేది ప్రేమ అంటే ఏమిటో తెలీకుండానే ప్రేమించుకొన్నాం అనుకొన్నారు యిద్దరూ పరస్పర అవగాహన చేసికోలేక పోయారు అందుకు మీలో ఒక్కరైనా ప్రయత్నించినట్టులేదు నీగురించి రాధ ఒక దృఢనిశ్చయానికి రాలేక పోయింది కాని అనుకొంది నిన్ను ప్రేమించానని నీతో సరదాగా కబుర్లు చెప్పింది అందువల్లే రాధ నేనూ మాధవిని ప్రేమించాను అతన్నే పెళ్ళిచేసికొంటాను అని తండ్రితో కచ్చితంగా, ధైర్యంగా చెప్పలేకపోయింది

అక్కయ్యా!...

నాకు తెల్సురా...! మీలాంటి వాళ్ళు చాలామందియువకులు ఆకర్షణలు ప్రేమగా నిర్వచించుకొని తమల్ని తాము మోసగించుకొంటారు. అయినా యీ వయసు అలాంటిది. యవ్వనంలో తప్పటడుగులువేసి జీవితాన్ని నాశనం చేసికొంటారు కొంతమంది జీవితాన్ని చాలా జాగ్రత్తగా చూసుకొంటేనే ఆ జీవితం మల్లెపువ్వులా విచ్చుకొని సువాసనల్ని వెదజల్లుతుంది అజాగ్రత్తగా చేస్తే విచ్చుకోకుండానే మొగ్గగానే వాడి రాలిపోతుంది యవ్వనం పరుగులు తీసే ఆట గుర్రాలాంటిది పరుగెత్తే గుర్రానికి కళ్ళాలు మనచేతిలో వుంటేనే మన మాట వింటుంది గుర్రం లేకపోతే పరుగులుపెట్టి ఓ చోట ఎత్తి పడేస్తుంది.

అక్కయ్యా! మెరుస్తోన్నయి మాధవ్ కళ్ళు నా బాధ్యతల్ని నాకు గుర్తుచేసి కొడిగడుతోన్న మానవత్వాన్ని నీమంచిమాటలతో పైకెగ వేసేవ్, కృతజ్ఞుణ్ణి అక్కయ్యా.

తమ్ముడిలోని మార్పును చూసి శారద తృప్తిగా నిట్టూర్చింది ★

---


## NOTICE

**IN THE COURT OF THE ADDL CHIEF JUDGE: CITY SMALL CAUSES COURT: HYDERABAD**

S C. No. 52 of 1972.

Between:-

Ram Avtar Agarwal —Plaintiff

And

M/s. Sri Rama Timber Mart Co. —Defendant

To

M/s. Sri Rama Timbar Mart Co. Nehru Bazar, Kurnool (A. P) (Defendant.)

Take notice that the above suit for recovery of Rs. 325-84 P, is posted to 12-3-1973 for your appearance In case of non-appearance same will be heard and determined ex-parte.

By order.
Shiv Kumar Mahesh.
Counsel for Plaintiff.